శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఆదాని కృష్ణపట్నం పోర్టుకు ఇంటర్నేషనల్ ఈహెచ్‌ఎస్ అవార్డు




**ముత్తుకూరు, జనవరి20,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టుకు గ్రీన్ టెక్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈహెచ్‌ఎస్ 2023 అవార్డును గెలుచుకుంది. గోవాలో శుక్రవారం నిర్వహించిన గ్రీన్‌టెక్ ఫౌండేషన్ సదస్సులో ఈ అవార్డును ఆదాని కృష్ణపట్నం పోర్టు ఎన్విరాన్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.జ్యోతి, ఈహెచ్‌ఎస్ ఆసోసియేట్ జనరల్ మేనేజర్ జి.వేణుగోపాల్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.ఆదాని కృష్ణపట్నం పోర్టులో పర్యావరణ పరిరక్షణ ,ఆరోగ్య భద్రత తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని గ్రీన్‌టెక్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈహెచ్‌ఎస్ ఎంపిక చేయడం జరిగింది. గ్రీన్‌టెక్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈహెచ్‌ఎస్ అవార్డు రావడం పట్ల సిఈవో జిజె రావు,పోర్టు ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## 27న జెడ్పీ సర్వసభ్య సమావేశం

**నెల్లూరు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27 ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, జలవనరుల శాఖ, పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ ఆయా శాఖలపై సమీక్ష సమావేశం జరుగుతుందని, దీనికి సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలని సీఈవో బి.చిరంజీవి తెలిపారు.

# ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాలకు అత్యంత ప్రాధాన్యత

**నెల్లూరు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలని జిల్లాలోని రైతులు చిరుధాన్యాల పంటలను సాగు చేసే దిశగా దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబుంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబుతో కలిసి జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్ల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కొర్రలు, సామలు, అరికలు వంటి చిరుధాన్యాలలో ఎంతో పోషకవిలువలు, పీచు పదార్థాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను వినియోగంలోకి తీసుకొచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాక రైతులు చిరుధాన్యాలు పండించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా భూరక్షా హక్కు కార్యక్రమాన్ని చేపట్టి డ్రోన్ రీ సర్వే చేయించి భూహక్కు పత్రాలను అందజేస్తున్నారన్నారు. గతంలో ప్రతి గ్రామంలో రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, ఇప్పుడు ఎటువంటి సమస్య లేకుండా భూహక్కు పత్రాలు అందడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ పంట నమోదు కార్యక్రమం ఇప్పటికే చాలావరకు చేశారని, మిగిలినది పూర్తి చేసేందుకు వేగవంతం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పౌరసరఫరాల



అధికారులు మిల్లర్లతో మాట్లాడి వారికి బ్యాంకు గ్యారంటీలు అందేవిధంగా చేసి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. గత సమావేశంలో రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పుకున్నారని, వాటికి సంబంధించి ఉత్తర్వులు త్వరలో రానున్నాయని, అందుకు కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు మాట్లాడుతూ రైతులు ఒక్క వరి పంటనే సాగు చేయకుండా సంవత్సరంలో మూడు పంటలు పండించేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ శాఖలు సలహామండలి సభ్యులు సమన్వయంతో వచ్చే సమావేశానికి ఒక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. స్థానికంగా భూసార పరీక్షలు చేసిన పిదప అక్కడ పండే పంటలు అవసరమయ్యే పంటలు ఏమిటో నిర్ధారించి రైతులకు సరైన సలహాలు అందించాలన్నారు. రైతులకు సంవత్సరం అంతా ఆదాయం వచ్చే పరిస్థితి రావాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో రైతుల స్పందన కూడా స్వీకరించాలన్నారు. ప్రతి పంట సాగుకు అయ్యే ఖర్చు, కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. బయట ప్రాంతాల నుంచి చిరుధాన్యాలను తెచ్చుకోకుండా జిల్లాకు అవవసరమైన చిరుధాన్యాలను ఇక్కడే పండించేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం కావలసిన పంటల విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎక్కడా కూడా బీడు భూములు ఉండకుండా పంట సెలవుగా ప్రకటించకుండా చొరవ చూపాలన్నారు. జిల్లాలో ప్రతిచోట గోదాముల నిర్మాణాలు జరుగుతున్నాయని, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు కూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలలో చిరుధాన్యాలతో తయారుచేసిన పిండి వంటకాలను నమూనాలుగా ఉంచాలన్నారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదు 60 శాతం పూర్తయిందని, మిగిలినది ఫిబ్రవరి రెండో వారంలోగా పూర్తి చేయాలన్నారు. ఈకేవైసీ నమోదు కార్యక్రమం ఒకేసారి జరిగేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో 3వవేల హెక్టార్లలో సూక్ష్మ నీటి సేద్యం విస్తరించేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మత్స్యశాఖను బలోపేతం చేసేందుకు చేపల చిన్న అవుట్‌లెట్ యూనిట్లను వచ్చే రెండు వారాల్లో ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో వైఎస్‌ఆర్ చేయూత కింద 5వేల యూనిట్లను నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా నియమించబడిన జిల్లాకు చెందిన బండి కృష్ణారెడ్డిని జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం జొన్నవాడకు చెందిన ప్రగతి యువకేంద్రం అభ్యుదయ రైతు మోహన్‌రావు తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శనశాలను జిల్లా కలెక్టర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులతో కలిసి సందర్శించి వాటి రుచిని ఆస్వాదించి రైతును అభినందించారు. ప్రతి సోమవారం తిక్కన ప్రాంగణంలో జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చే వివిధ ప్రాంతాల ప్రజలు తెలుసుకునే విధంగా చేనేత వస్త్రాలతో పాటు చిరుధాన్యాల ఉత్పత్తులను కూడా ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు, మత్స్య, పశుసంవర్ధక శాఖల జేడీలు నాగేశ్వరరావు, బి.మహేశ్వరుడు, ఎల్‌డీఎం శ్రీకాంత్, ప్రదీప్‌కుమార్, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, ఏపీఎంఐడీ పీడీ శ్రీనివాసులు, ఉద్యానశాఖ అధికారి సుబ్బారెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.వి.సుధాకర్, మార్క్‌ఫెడ్ జీఎం ప్రవీణ్‌కుమార్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాల్ని విజయవంతం చేయండి



**బిట్రగుంట, జనవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 2వ తేది నుండి 8వ తేది వరకు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. రవాణా సౌకర్యం, భద్రత, ట్రాఫిక్, శానిటేషన్ వంటి వాటిపై ఆయా శాఖల ఉన్నతాధికారులు దేవస్థాన పాలక మండలితో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. గతేడాది భక్తులు వివిధ సేవల్ని తిలకించేందుకు సుమారు 3 లక్షల మందిపైగా విచ్చేశారని ఈసారి మరింత సంఖ్య పెరిగే అవకాశం వున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థాన అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఆగమశాస్త్ర పండితుల సూచనల మేరకు దేవస్థాన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడమైనదని ఇందులో దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆ ప్లాన్‌కు అనుగుణంగా వారే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వారి పేర్లు శాశ్వితంగా వుండేందుకు చేపట్టుకోవచ్చునని సూచించారు. కావలి ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మరో విడతగా సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు వారు శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్,ఎయంసి వైస్ చైర్మన్ శ్రీకాంత్, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎండివో ఆర్.గోవిందరావు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, గ్రామసర్పంచ్ శ్రీరాంగోపాల్, వివిధ శాఖల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను పుట్టనిద్దాం... ఎదగనిద్దాం.. రక్షిద్దాం... చదివిద్దాంపై అవగాహన

**నెల్లూరుటౌన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఎదగనిద్దాం... రక్షిద్దాం... చదివిద్దాం.. అనే నినాదాలతో ఈ నెల 23వ తేదీ వరకు జిల్లాలోని విద్యాశాఖ, ఆరోగ్యశాఖ ఐసీడీయస్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని ఐసీడీయస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సౌజన్య తెలిపారు. శుక్రవవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి ఈ అవగాహనా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, 24వ తేదీ విజేతలైన బాలికలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ గర్భిణీలు,



బాలింతలు, కిశోర బాలికలు అందరినీ ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఒకచోటకు చేర్పించి బాలికలను రక్షిద్దాం.. ఎదగనిద్దాం.. చదివిద్దాం.. పుట్టినిద్దాం.. అనే శ్లోకాలతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే 19వ తేదీ ఆరోగ్యశాఖతో కలిసి తమ శాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. శుక్రవారం విద్యాశాఖ అధికారులు సిబ్బందితో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని బాలికలకు డ్రాయింగ్, వాల్‌పెయింటింగ్, క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 23వ తేదీ ఆరోగ్య శాఖ సిబ్బంది తమ సిబ్బందితో కలిసి పౌష్టికాహారంపై బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేదీ బాలికలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కేంద్రమైన నెల్లూరులో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబుతో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు.

## సంగం ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

**సంగం జనవరి 20 ప్రభాతవార్త**



జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సంగం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తీనిఖి చేశారు. మండలంలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రతిమతో కలిసి పర్యవేక్షించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు గూరించి ఆయన సంగంలోని ప్రజలకు వివరించారు. దోమలు కుట్టుకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్‌కె జలీల్‌అహ్మద్, వసంతమ్మ, హెల్త్ అసిస్టెంట్లు టి .మాదవ్‌రావు, అనీల,అన్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు భద్రత ఏర్పాట్లు

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డ్ నిర్వహించబోయే ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విజయరావు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించవలసిన నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి సౌకర్యాలు, ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. 500 మంది పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్ల



చర్యలు తీసుకోవాలన్నారు.

నెల్లూరు టౌన్‌లో 44, కావలిలో 8తో కలిసి జిల్లా వ్యాప్తంగా 52 కేంద్రాలలో 20,952 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సబ్ ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారిని నియమించి, 10 రూట్ మొబైల్స్‌నకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారిని కేటాయించి అడిషినల్ ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పూర్తిగా పర్యవేక్షణ చేస్తున్నట్లు వారు తెలియజేశారు. 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు ఆర్టీసీ ద్వారా ప్రత్యేకంగా 50 బస్సులను పరీక్షా కేంద్రాల వద్దకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ హాల్‌టిక్కెట్లతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ, బ్లాక్ బాల్‌పెన్నులు మాత్రమే తీసుకురావాలన్నారు. అలాగే పరీక్షకు వచ్చే యువతీ యువకులు సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, ఇతర వస్తువులను పరీక్ష హాలుకు అనుమతించబోమని తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మీ బిడ్డలకు నీళ్ళు నీళ్ళుగా ఉండే కూర పెడతారా!

**బుచ్చి జనవరి 20 ప్రబాతవార్త** పాఠశాలలో ఉండే బిడ్డలు మీ బిడ్డలు లాంటి వారు కాదా! మీబిడ్డలకు అయితే నీళ్ళు...నీళ్ళుగా ఉండే కూర పెడతారా అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మద్యహ్నా బోజన పథకం నిర్వాహకులను నిలదీశారు.ఇస్కపాళెం పల్లిపాళెం పాఠశాలను ఆయన ఆఖస్మికంగా తనీకి చేశారు. మద్యహ్నం పిల్లలకు పెడుతున్న బోజనాన్ని పరిశీలించారు,ఆకుకూర నీళ్లనీళ్లగా ఉండడంతో ఆయన నిర్వాహకు రాలిపైన, ప్రధానోపాధ్యాయు రాలిపైన ఆగ్రహం వ్యక్తం చేశారు.మీబిడ్డలకు అయితే ఇలా పెడతారా అని మందిలించారు.వెంటనే మద్యహ్నా బోజం పథకం నిర్వాహకురాల్ని తొలగించమని అదికారుల్ని ఆదేశించారు.ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,వైస్



చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు పద్మజా, ఎంఇఒ దిలీప్‌కుమార్ ,నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కంతా అనంతమ్మ,చలంచర్ల శ్రీదేవి, మోర్ల జయంతి,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,చీర్ల ప్రసాద్‌యాదవ్, అందె ప్రత్యూషా, రాచూరు సత్యనారాయణ, బెళ్ళం మల్లారెడ్డి,సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,డాక్టర్ అల్లాబక్ష,యూత్‌నాయకులు చిరమణ ప్రసాద్,బిట్రగుంట సురేష్,శ్రీకాంత్‌రెడ్డి,పత్రిబాబు, బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, ట్రాన్స్‌కో రూరల్ ఏ.ఇ సురేష్ , జైరామిరెడ్డి,పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామాక్షితాయి సేవలో చైర్మన్ రాకేష్‌కశ్యప్



**సంగం జనవరి 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమలికార్జునస్వామి, కామాక్షితాయిని కడప ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధానశాఖ చైర్మన్ రాకేష్ కశ్యప్ శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, వారిని స్వాగతించి వారి గోత్రనామాలతో పూజలు చేయించారు.అనంతరం వారిని శేషవస్త్రముతో సత్కరించారు.ప్రసాదాలు అందజేశారు.

# ఉగాది లోపు 16వేల ఇళ్లు గృహప్రవేశాలు జరగాలి

**నెల్లూరు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా నూతన జెడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పేదలందరికి ఇళ్లు అనే అంశంపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉగాది నాటికి 16వేల గృహ ప్రవేశాలు జరగాలని అధికారులను కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఆదేశించారు. నెల్లూరు అర్బన్, కావలి, నెల్లూరు రూరల్‌లో మండల స్థాయిలో ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవం కావాలన్నారు. అధికారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ విధులు ప్రతి శనివారం హౌసింగ్‌డేగా నిర్వహించాలన్నారు. దీనికి




నియమించిన స్పెషల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండాలన్నారు. దీనికి ఇసుక కానీ, సిమెంటు రాళ్ళ కానీ, కరెంటు అన్నీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. సిమెంటు రాళ్ళ తయారీ దగ్గరికి వెళ్లి 10 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. అందరు అధికారులు 100 శాతం అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రిపోర్ట్ అందజేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి టార్గెట్ ఉంటుందని, ఈ రోజు నుంచి అది అమలులోకి వస్తుందని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇసుక రీచ్ నుంచి వచ్చే వాహనాలకు పాసులు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణంలో బేస్‌మెంట్ 2 అడుగులు, అంతకుమించి ఉండకూడదని సూచించారు. పీఎంఏవై లబ్దిదారులు అందరూ వెంటనే వాళ్లకు నియమించిన ఇళ్లలో చేరాలన్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల లోపు చేరకపోతే ప్రభుత్వం జప్తు చేసుకుంటుందన్నారు. ఇప్పటికే 80 శాతం బిల్లులు అన్ని పూర్తయ్యాయని, మరో 20 శాతం బిల్లులు ఉన్నాయని, దీనిపై హౌసింగ్ పీడీ దృష్టి పెట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, కమిషనర్ హరిత పాల్గొన్నారు.

## చెన్నపల్లిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

**తోటపల్లిగూడూరు, జనవరి 20, ప్రభాతవార్త:** చెన్నపల్లిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మేరీ చంద్రిక ఆకస్మిక తనిఖీ జరిపారు. పాఠశాల పనితీరు ప్రధానమంత్రి ద్వారా విడుదలైన నిధులు నాడు నేడు పనులు తదితర విషయాలపై ఆరా తీశారు.



అభివృద్ధి పనులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. సైన్స్‌కు సంబంధించిన లేబొరేటరీ సందర్శించి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఫణికుమార్ పనితీరును మెచ్చుకుని అభినందనలు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన సమ్మెటివ్ అసెస్‌మెంట్ 1 ఫలితాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. హైస్కూల్ ఉపాధ్యాయులను పేరుపేరునా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వాలు విద్యాశాఖ ద్వారా చేస్తున్న కృషిని అర్థం చేసుకుని వసతులను వినియోగించుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. జేడీతో పాటు సమగ్రశిక్ష అభియాన్ మానిటరింగ్ అధికారి సుధీర్‌బాబు, ఎంఈవో వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం రూప, సిసి హజరత్, ఉపాధ్యాయులు రమణప్రసాద్, మురళీ పాల్గొన్నారు.

## డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఏపీజీబీలోనే



**కోవూరు, జనవరి20ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏ వాణిజ్య బ్యాంక్ ఇవ్వని విధంగా కేవలం ఆంధ్రప్రగతి బ్యాంక్‌లో మాత్రమే డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తుందని , బ్యాంక్ సేవలను రైతులు, పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కాష్యం అన్నారు. కోవూరు మండలం వేగూరు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో శుక్రవారం బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పొదుపు గ్రూపుల మహిళలకు డిపాజిట్లు అందజేయడమే కాకుండా పలు గ్రూపులకు రుణాలు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని బ్యాంకుల కన్నా ఏపీజీబీలో డిపాజిటర్లకు అత్యధిక వడ్డీ అందిస్తున్నామన్నారు. సిరి666 డిపాజిట్ కింద 7.8 శాతం వడ్డీ అందజేస్తుండగా, సిరి400 డిపాజిట్ కింద 7.4 శాతం వడ్డీని డిపాజిటర్లకు అందజేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతా లేని వారు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో తమ ఖాతాలు ప్రారంభించుకోవాలన్నారు. బ్యాంకులకు రాకుండానే ఏపీజీబీ డిజీ ఖాతా యాప్ ద్వారా సేవింగ్స్ ఖాతాను ప్రారంభించుకోవచ్చన్నారు. అదేవిధంగా తమ బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్ సేవలు కూడా అందజేస్తున్నామని, ఈ సేవలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో ఉన్న తమ బ్యాంక్ 24,94 కోట్ల మేర రుణాలు, 13.61 కోట్ల మేర డిపాజిట్లు సేకరించి మొత్తం 40.55 కోట్ల మేర వ్యాపార లావాదేవిలు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకు ద్వారా పొదుపు గ్రూపులకు, చిన్నతరహా వ్యాపారస్తులకు రుణాలు అవ్వడంలో ముందజంలో ఉందన్నారు. రీజనల్ మేనేజర్ శైలేంద్రనాథ్ తమ బ్యాంక్ ఖాతాదారులకు అందిస్తున్న పలు అమూల్యమైన పథకాలు, సేవల గురించి వారిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మదన్ మోహన్‌రెడ్డి బ్యాంకుకు సంబంధించిన పలు విషయాలపై రైతులకు పొదుపు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భార్గవ్, రైతులు ఉన్నారు. అనంతరం పొదుపు గ్రూపులకు రుణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల బాండ్లను చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## యర్రంరెడ్డి రమణారెడ్డి మృతి కి ఎమ్మెల్యే నివాళి



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త:** పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి యర్రంరెడ్డి రమణారెడ్డి (100) సంవత్సరాలు శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆయన మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాడసానుభూతిని తెలియజేశారు. అలాగే చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు, నాయకులు, కూడా సంతాపం తెలిపారు.

## క్రీడలతోపాటు చదువులు,ఉద్యోగాలపై దృష్టిపెట్టండి



**జలదంకి, జనవరి20.ప్రభాతవార్త:** పల్లెప్రాంతాలలో యువత క్రీడలలో విశేషంగా రాణిస్తున్నారు, అదేసమయంలో చదువులలో మంచి ప్రతిభకనపరచడంతో పాటుఉద్యోగవేటలో సక్సస్‌సై తల్లి,దండ్రులు పెట్టుకున్న ఆశలకనుగుణంగా ముందుకుసాగి ఉన్నతస్తితికి చురుకోవాలని కాకర్ల చారటబుల్ ట్రస్ట్ వ్యవస్తపక అధ్యక్షుడు కాకర్ల సురేష్ యవతకు ఉద్బోదించాడు. జలదంకి మండలం వేములపాడులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం 30టీములు పాల్గొన్న ఈపోటీలలో ఫైనల్స్‌కు కలిగిరి మండలం వీరారెడ్డిపాళెంజట్టు, వేములపాడు జట్లు చేరుకున్నాయి. శుక్రవారం ఈరెండు జట్ల మద్య మ్యాచ్ జరిగింది. ఉత్కంటభరితంగా సాగిన పోరులో వీరారెడ్డిపాళెం జట్టు విజేతగ నిలువగ స్తానిక జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫైనల్‌మ్యాచ్‌ను తిలకించేందుకు కాకర్ల విచ్చేసి మ్యాచ్ జరుగుతున్న తీరును వీక్షించి ఆస్వాదించారు. బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని విజేతలకు కప్‌తో పాటు ప్రైజ్ మని అందజేశారు. మొదటిబహుమతి 15,116లు ద్వితీయ బహుమతి 10,116తోపాటు, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్‌లగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈసందర్భంగా క్రీడాకారుల చదువులు వంటివాటిని అడిగితెలుసుకొని వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తల్లి,దండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మిమ్ములను ప్రయోజకులుగా చూడాలని కలలుకంటున్నారు. వారి ఆశలను అడియాశలు చేయకుండా మంచి స్తితికి చేరుకోవాలని ఆకాంక్షించి భుజం తట్టారు. అనంతరం స్తానిక క్రీడాకారుల ఇళ్ళకు వెళ్ళి వారి తల్లి దండ్రులను పలకరించారు. అంతేకాకుండా దళిత కాలనీలో అనారోగ్యం బారినపడి కునారిల్లుతున్న పూతల.శేషమ్మ, దొరసానమ్మలను పరామర్శించి వారికి 10వేల రూపాయల చొప్పున ఆర్దిక సాయం అందజేశారు. ఈపరిణామం కాలనీలో సంతోషాన్ని నింపింది. కాకర్ల మానవీయతను గూర్చి అందరు కొనియాడారు.

## అభివృద్ధి,సంక్షేమం వై.సి.పితోనే సాధ్యం



**బిట్రగుంట, జనవరి20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వై.సి.పి ప్రభుత్వంతోనే సాద్యమని కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మండలంలోని ఏనుగులబావి గ్రామంలో శుక్రవారం రాత్రి గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా మాట్లాడుతు గడచిన మూడు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పదకాలను ప్రజలకు ఆయన వివరించారు. కావలి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగ అభివృద్ధి చేసేందుకు తాము చేసిన ప్రయత్నాలన్నీ త్వరలో ఫలిస్తాయన్నారు. నియోజకవర్గంలో ఓడరేవు, విమానాశ్రయం, షిప్పింగ్ హార్బర్, అనుబంద పరిశ్రమలు రూపుదిద్దుకోనున్నాయని అన్నారు. ఏగ్రామం లోకి వెళ్ళిన ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అంతకుముందు గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖం రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన రఘు, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎం.పి. టి.సి సభ్యుడు ఎకె సుందర్ రాజు, జంపాని యలమందయ్య, పంది శివాజి అదికారలు పాల్గొన్నారు.

## చాముండేశ్వరీ అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇందుకూరుపేట జనవరి 20 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట మండలంలో గంగపట్నం గ్రామంలో వెలిసియున్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన చాముండేశ్వరీ అమ్మవారి దేవస్థానం వద్ద 2023 వ సంవత్సరం అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా లలితా మహేశ్వరీ ఆశ్రమం పీఠాదిపతి డాక్టర్ రామాయణం మహేష్‌స్వామి విచ్చేశారు. గత మూడేళ్లుగా చాముండేశ్వరీ అమ్మవారి క్యాలెండర్ ముద్రించి భక్తులకు ఇస్తున్న జోరపల్లి మహేంద్రరెడ్డిని రామమణం మహేశ్వరస్వామి అభినందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్‌నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి, నెల్లూరు జడ్‌పి వైస్ చైర్మన్ జయలక్ష్మీమ్మ, మాజీ జడ్‌పిటిసి శ్రీహరి కోట ప్రసాద్, అమ్మాహేచరీ అధినేత దుర్గా శంకర్‌రెడ్డి, ఎస్ఐ చల్లా వాసు, కొండూరు వెంకటరమణారెడ్డి, వైసిపి మండల అధికార ప్రతినిధి దండిగుంట ఫణేంద్రనాయుడు, దేవస్థానం ఇఒ శాంతయ్య, పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమానికి 11 లక్షలతో సిసి రోడ్లు మంజూరు




ఇందుకూరుపేట జనవరి 20 ప్రభాతవార్త: ఇందుకూరుపేట మండలం పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమానికి 11 లక్షల రూపాయాలతో సిసిరోడ్లు మంజూరు అయినట్లు ఇఇ టి.హనుమంతరావు, డిఇ సి. సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం గాంధీ ఆశ్రమానికి ఇఇ,డిఇలు విచ్చేసి రోడ్డు యొక్క అంచనాలను కొలతలను తీసుకొని నివేదిక తయారు చేసి కలెక్టర్‌కి సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇఇ,డిఇలు జాతిపిత విగ్రహానికి, పుణాకా కనకమ్మ వి గ్రహాలకు ఖాదీవస్త్రం, నూలు మాలలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, ఆశ్రమ కోర్ కమిటీ సభ్యులు రామిరెడ్డి, పల్లిపాడు గ్రామ సర్పంచ్ రెడ్డి పోగు సుధకార్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళకు జనసేన చేయూత



**కలువాయి జనవరి 20 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కలువాయిలోని అరుందీయవాడ న్యూ కాలనీ యందు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు వల్లాపు వెంకటేశ్వరమ్మ అనే ఒంటరి మహిళ ఉంటున్న ఇల్లు కాలిదగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. కట్టుబట్టలతో ఆమె ,ఆమె కుమారుడు మిగిలారు. ఇందుకు శుక్రవారం మండల జనసేన పార్టీ ఆద్వర్యంలో వెంకటేశ్వరమ్మకు 11 వేల రూపాయాలు నగదు, బియ్యం బస్తా, నెలసరి వంట సరుకులను జనసేన నాయకులు అందజేశారు. ఆమెకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదని ప్రస్తుతం వితంతు మహిళ తన కుమారుడుతో బందువుల వద్ద జీవనం సాగిస్తుందని ఆమెకు జీవనాధారం చూపించి ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన నాయకులు తెలిపారు. జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ స్పూర్తితో తమ వంతుగా సహాయకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్యకళ్యాణ మండపం నందు జనసేన పార్టీ నూతన క్యాలెండర్‌ఆవిష్కరణను జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో నిర్వహించగా పార్టీ మండలాద్యక్షులు వెంకటపతి ఉపాధ్యాక్షులు శ్రీరాం మనోహార్, నాయకులు నరేష్, రామకిషోర్, జనసైనికులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




**కావలి, జనవరి 20 ప్రభాతవార్త:** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, కార్యదర్శి మస్తాన్‌బిలు తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్ 22వ వార్డులో నిర్వహించిన ముగ్గుల, ఆటల పోటీల విజేతలకు శుక్రవారం ఈ మహిళా నేతల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో పాల్గొన్న 85 మంది మహిళలకు బహుమతులు అందజేయడంతో పాటు ఆటల పోటీలలో గెలుపొందిన 30 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సాక్షాత్తు ఢిల్లీ మహిళా చైర్మన్ స్వాతి మాలివాల్‌పై అగంతకుడు దుర్మార్గంగా వ్యవహరించిన తీరు మహిళా లోకాన్నే కలవరపర్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుకు ఈ సంఘటన ఓ సవాల్‌గా మారిందన్నారు. ఆమెకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య మహిళలకు ఎలా రక్షణ వుంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు పెద్దపెద్ద వాగ్దానాలు చేసిన పాలకులు గద్దెనెక్కిన తర్వాత మహిళల సమస్యల్ని పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. మహిళల భద్రతా రక్షణపై ఈ ప్రభుత్వాలు చేతులెత్తేశాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే దశల వారీగా మద్యం బెల్ట్‌షాపుల్ని నిర్మూలిస్తామని చెప్పారన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుందన్నారు. అంతేకాకుండా నాసిరకం మద్యం అమ్మకాలు సాగిస్తూ పేదల జీవితాలతో ఈ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నాడని దుయ్యబట్టారు. మహిళలు ఒంటరిగా తిరిగే పరిస్థితి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. బెల్ట్‌షాపులను పూర్తిగా రద్దు చేయాలన్నారు. మహిళల సమస్యల పరిష్కారానికి మహిళలందరూ ఐక్యంగా పోరాటాలు సాగించాలన్నారు. ఈ పోరాటాలకు ఐద్వా ముందువుంటుందని ఈ మహిళా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి.పెంచల నరసింహం, సిపియం నాయకులు బి.కృష్ణయ్య, కె.చెన్నయ్య, డివైఎఫ్ఐ నాయకులు పి.కోటేశ్వరరావు, టి.శ్రీనివా

## జగన్‌రెడ్డి సైకో పోవాలి...రాష్ట్రంలో సైకిల్ రావాలి !



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, అరాచక పాలన సాగిస్తున్న సైకో సియం జగన్‌రెడ్డి పోవాలని, రాష్ట్రంలో మళ్లీ సైకిల్ పాలన రావాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 1వ వార్డు మద్దూరుపాడులోని అడవిరాజుపాళెంలో శుక్రవారం ఇంటింటికి టిడిపిని మాలేపాటి చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందజేశారు. వైసిపి అరాచక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధిని విస్మరించి, సహజ సంపద దోపిడీలలో వైసిపి నేతలు మునిగి తేలుతున్నారన్నారు.

ప్రశ్నిస్తే దాడులు, కేసులు తప్ప అభివృద్ధి కానరాలేదన్నారు. అక్రమార్కుల చేతుల్లో కావలి చిక్కుకొని తల్లడిల్లిపోతుందన్నారు. కావలి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా ఇదే తంతు కొనసాగుతుందన్నారు. ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికలలో సైకో సియం జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడి రాష్ట్రాభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించి తెలుగుదేశం పార్టీ విజయదుంధుభి మోగించాలన్నారు. అడవిరాజుపాళెంలోని సమస్యల్ని ప్రజలు మాలేపాటికి దృష్టికి తీసుకొచ్చారు.

దోమలు, లైట్లు, రోడ్ల సమస్యలపై ప్రజలు మొరపెట్టుకున్నారు. రానున్న తెలుగుదేశం పార్టీ అధికారంలో ఈ వార్డులోని సమస్యలన్ని త్వరితగతిన పరిష్కరించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని మాలేపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, 1వ వార్డు అధ్యక్షులు కొండా వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి కొమరా వెంకటేశ్వర్లు, నాయకులు పిలిమెట్ల సుబ్రమణ్యం, రాధమ్మ, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, చట్టాబత్తిన మాల్యాద్రి, హరీష్, గొట్టిపాటి రాము, వెంకటేశ్వర్లు, శీనయ్య, పులి సురేష్, కొండా శ్రీనివాసులు, కొండా మనోహర్, శీను, బ్రహ్మయ్య, మనోహర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతిలో సోమిరెడ్డి అతిపెద్ద దొంగ

**పొదలకూరు జనవరి 20 ప్రభాతవార్త:** జిల్లాలో గత నాయకులతో, ప్రస్తుత నాయకులతో పోలిస్తే సోమిరెడ్డి చంద్రమోమన్‌రెడ్డి అతి పెద్ద దొంగఅని ,దొంగే....దొంగ...దొంగ అని బూటకపు మాటలు మాట్లాడుతున్నాడని పొదలకూరు మండల వైసిపి నాయకులు మీడియా సమావేశంలో విమర్శించారు. రెండు రోజుల క్రితం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కనుపూరు కాలువ విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని అసత్యపు ఆరోపణలతో గగ్గోలు పెట్టాడని ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని 13 కోట్ల రూపాయాలు బిల్లుల చెల్లింపులో 30 కోట్ల అవినీత సాధ్యామా అని నిలదీశారు. మండలంలోని వైసిపి నాయకుడు గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతు సోమిరెడ్డి అసత్యపు ఆరోపణలు చేయడంలో దిట్టఅని నీకు దొమ్ము...దైర్యం ఉంటే నీకు సంబంధించిన ఇంజనీర్లతో సమీక్షకు రావాలని లేని పక్షంలో నోరు అదుపులో పెట్టుకోమని ఖబాద్దార్ సోమిరెడ్డి అంటు ఆవేశం వ్యక్తం చేశారు. అనంతరం విరువూరు వైసిపి మాజీ సర్పంచ్ బత్తల సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు ఎన్నికల సమయానికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఏదేదో కట్టుకథలు అల్లి కల్లబొల్లి మాటలతో ఎన్నికలకు సిద్ధం అవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సోమిరెడ్డి మాటాలను సర్వేపల్లిలో నమ్మేనాదుడు లేరన్నారు. రానున్న ఎన్నికలలో 50 వేల ఓట్ల మెజార్టీతో కాకాణిని గెలిపించుకోవడం తద్యమని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం ఇతర మండల నాయకులు సోమిరెడ్డి గురించి



మాట్లాడుతు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సోమిరెడ్డికి మతిభ్రమించి మాట్లాడతున్నాడని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కోనం చిన బ్రహ్మయ్య, వాకాటి శ్రీనివాసులురెడ్డి, మూలి సతీష్‌రెడ్డి, వైసిపి మైనార్టీ నాయకుడుఅంజా ద్భా షా, మహిళా నాయకురాలు అనురాధా, బిసి సంక్షేమ సంఘం అద్యక్షులు ఒకోటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల దినోత్సవం పుర్కరించుకోని వ్యాసరచన పోటీలు

**కొడవలూరు జనవరి 20 ప్రభాతవార్త :** శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ వారు సమాజంలో ఉన్న పిల్లల హక్కులను అవగాహన కలిపించే ఉద్ధేశంతో 2008 సంవత్సరం నుండి జాతీయ బాలికల దినోత్సవమును జరుపు కోవ టం జరుగుతున్నది. ఇందులో భాగం గా కొడవలూరు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల నందు శుక్రవా రం జాతీయ బాలికల దినోత్స వమును ఈ కార్యక్రమం ఎంఇవో జి. వసంతకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు బాలికల విద్యపై, బాలికల రక్షణపై, బాలికలపై వివిధ అంశాలపై వ్యాసరచనలు, ఉపన్యాసం, చిత్రలేఖనం మొదలగు అంశాలపై పోటీలు ఉపాధ్యాయులు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో వ్యాసరచనలో మొదతి స్థానం 9వ తరగతి జి.లక్ష్మీసుప్రియ, ఉపన్యాసంలో మొదతి స్థానం 9వ తరగతి వి. కృష్ణతేజ, చిత్రలేఖనంలో మొదతి స్థానం 9వ తరగతి టి.సంజనకు వచ్చినట్లు ఎంఇవో



## జిల్లా స్థాయిలో మండలానికి మంచి పేరు తేవాలి



**కోవూరు, జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం బాలికా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డాక్టర్ జుల్ఫికర్ ఆలీలు మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన ఈ మూడు రంగాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు శనివారం జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని కోవూరు మండలానికి మంచిపేరు తెచ్చేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మూడు రంగాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి బి. హారిక(కోవూరు), ద్వితీయ బహుమతి కె. మౌనిక(లేగుంటపాడు), మూడవ బహుమతి పి. జాహ్నవి (వేగూరు), వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి వి. అనుశ్రీ (ఇనమడుగు), ద్వితీయ బహుమతి ఎస్‌కే వహీదా భాను(ఇనమడుగు), మూడవ బహుమతి జి. దివ్య (కోవూరు), వకృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి సీహెచ్ ప్రవీణ(పాటూరు), రెండవ బహుమతి ఎం. నాగజ్యోతి (కోవూరు), మూడవ బహుమతి వి. అనుశ్రీ (ఇనమడుగు) వీరందరికీ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాటూరు, ఇనపమడుగు, వేగూరు, లేగుంటపాడు సంబంధించిన ఉపాధ్యాయులు ఉన్నారు.

## అనిల్ కక్ష సాధింపు మానుకో



**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నించే వారిపై కక్ష సాధింపులకు పాల్పడడమే కాకుండా, భౌతికదాడులకు పాల్పడుతున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తక్షణమే సాధింపు చర్యలను మానుకోవాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు బీసీసెల్ అధ్యక్షుడు, తెలుగుమహిళా నాయకురాలు కప్పిర.శ్రీనివాసులు, రేవతిలు హెచ్చరించారు. నగరంలోని 49వ డివిజనులోని కప్పిర.శ్రీనివాసులు ఇంటి ముందర ఉన్న చెత్తకుండీని తొలగించి అక్కడే మున్సిపాలిటీ కార్మికులు చెత్తను వేయమని నగర ఎమ్మెల్యే అనిల్ ఆదేశించడంతోనే చెత్తను తమ ఇంటి ముందు చెత్తను వేస్తున్నారని వారు ఆరోపించారు. తమ ఇల్లు ఒక్కటే ఉంటే వారు చెత్తను అక్కడ వేసినా పట్టించుకోమని, అక్కడ అనేక ఇల్లులు ఉన్నాయన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ వారు అనిల్ మాటలు విని అక్కడ చెత్త వేయకూ డదన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా గతంలో తాము అనిల్‌ని ప్రశ్నిం చామని తనపై దాడి చేయించాడని రేవతి ఆరోపించారు. నీకు చేత నైతే, చాఉంటే ప్రజల పక్షాన పోరాడాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుం డి అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. తమ పార్టీలో చేరమని శ్రీనివాసులని రమ్మని గత ఎన్నికల సమయంలో అనిల్‌కుమార్ తమ్ముడు స్వయానా మా ఇంటికి వచ్చి తమ పార్టీలో చేరమని, పార్టీలో చేరితే ఒకట్నిర కోటి రూపాయలు ఇస్తామని చెప్పారని వారు వెల్లడించారు. అందుకు తిరస్కరించడంతో ఆ మరునాడే రేవతిని ఆయన అనుచరులతో కొట్టించి, ఆమెపైనే కేసు పెట్టించారని విమర్శించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని. అందులో భాగంగానే మేము నివశి స్తున్న ఇంటి ముందు చెత్తను వేయించి ఆ ప్రాంతమంతా డంపింగ్ యార్డును తల పించేలా చేస్తున్నాడని మండిపడ్డారు. ఇంటింటికి చెత్తను వసూలు చేయడమే కాకుండా తిరిగి చెత్తకుండీని సైతం తొలగించి చెత్తను ఇక్కడే వేయడం సరికాదని, ఇది సంసారుల చేసే పనేనాని దుయ్యబట్లారు. మా వలన ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుం టు న్నారని వారు వివరిం చారు. అనిల్ ఇలాగే ఇక్కడ చెత్తను వేయడం ఆపకపోతే, త్వరలోనే ఆ చెత్తను తీసు కొచ్చి నీ ఇంటి ముందు వేస్తామని వారు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అధికారులారా మీరు అనిల్ మాటలు వినడం మానుకో కుం డా, ప్రజలకు అన్యాయం చేస్తే న్యాయం కోసం మీ ప్రైవేటు కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడ బో మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసునాయుడు, విష్ణు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలను ప్రజలకు తెలియచేయాలి



**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియచేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణ, ఉపాధ్యక్షుడు శైలేంద్రబాబులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర ఆదేశాలు, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ సూచనల మేరకు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఎస్సీసెల్ ప్రధాన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ, శైలేంద్రలు మాట్లాడుతూ దళితుల సమస్యలపై అందరం ఏకమై పోరాటానికి సిద్ధం కావాలని, అప్పుడే మన సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీసబ్ ప్లాన్ నిధులు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలపాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. త్వరలోనే ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి వచ్చేలా ప్రచారాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉయ్యాల.జగన్మోహన్, పూడి.ఆనంద్‌బాబు, ఉయ్యాల.రవీంద్ర, పల్లిగల.పెంచలయ్య, వనం.వెంకటేశ్వర్లు, నందిపాటి.ఇశ్రాయెల్, చల్లా.భాస్కర్, మహేంద్రబాబు, తోడేటి.మురళి, పాదర్తి.నరసింహులు, నాగరాజు, మారుతి, శేషు, మోహన్, శివయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు ఆత్మీయ సన్మానం



సైదాపురం, జనవరి 20, ప్రభాతవార్త: సైదాపురం మండలంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెంకటాచలం మండలానికి వెళుతున్న తహసీల్దారు పి.కృష్ణకు మండల రెవెన్యూ సిబ్బంది శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది మండలంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు విజయలక్ష్మీ, ఆర్ఐ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరమన పిహెచ్‌సికి వైద్య ఉపకరణాలు పంపిణీ



**అనుమసముద్రంపేట, జనవరి20ప్రభాతవార్త:** హైద రాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కంచర్ల రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఏఎ స్‌పేట మండలం చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వైద్య ఉపకరణాలను శుక్రవారం పం పిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జి.పెంచల య్య హాజరయ్యారు. ఈసందర భ్ంగా రెయిన్‌బో హాస్పిటల్ అధినేత కం చర్ల రమేష్ మేనల్లుడు అంకయ్య చౌదరి చేతుల మీదుగా సుమారు 7లక్షల రూపాయల విలువచేసే పిహె చ్‌సికి అవసరమైన సామాగ్రిని డిఎంఅండ్‌హెచ్‌ఓ ద్వారా పిహెచ్‌సికి అందజేశారు. ఆక్సిజన్ సిలిండర్లు, కం ప్యూటర్ స్కానర్ , ప్రింటర్ ,ఎసి , ఇసిజి, వీల్‌చైర్స్, టేబు ల్స్, కుర్చీలు, మైక్రోస్కోప్, ఇన్వర్టర్ , బ్యాటరీ లాబ్‌కు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా అంకయ్యచౌదరి మాట్లాడుతూ దివంగత కంచర్ల శేషయ్యనాయుడు స్మారకట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పిహెచ్‌సి ఏర్పాటు కోసం ఒక ఎకరా స్థలాన్ని హాస్పిటల్ అభివృద్ధి కోసం కొంత నగదును గ్లోబల్ హాస్పిటలట్ అధినేత డాక్టర్ కంచర్ల రమే ష్‌లు అందజేశారన్నారు. డాక్టర్ పెంచలయ్య మా ట్లాడుతూ చిరమనకు చెందిన రెయిన్‌బో హాస్పిటల్ అధినేత డాక్టర్ కంచర్ల రమేష్ ఉన్నత స్థాయికి ఎదిగి పుట్టిన , చదువుకున్న గ్రామాన్ని మరచిపోకుండా గ్రామానికి ఎన్నో సేవలు అందించడం హర్షణీయమన్నారు. తాను , కంచర్ల రమేష్ ఇద్దరం కలిసి చదువుకున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. జిల్లాలో అ న్ని పిహెచ్‌సిలో ఎక్కడా సిబ్బంది కొరత లేదని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈసందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్యను చిరమన పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పి.రహమతున్నీసాబేగం, జ్యోతిరాణి, సిబ్బంది శాలువాలు , పూలమాలలు, బొకేలు అందజేసి సత్కరించారు. అనంతరం రోగు లకు పండ్లు పం పిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ షేక్ షఫి, పిహెచ్‌ఎన్ జ్యోతి, హెచ్‌వి సలోమి, ఆరోగ్య సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు

# వాలంటీర్లకు ఇంటర్వ్యూలు



**మనుబోలు, జనవరి 20 ప్రభాతవార్త** మనుబోలు ఎంపిడివో కార్యాలయంలో 20వ దశ వాలంటీర్ల ఇంట ర్వ్యూలు శుక్రవారం నిర్వహించారు. మనుబోలు మండలంలో ఏడు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడు ఖాళీలకు ఏడు మంది దరఖాస్తు చేసుకున్నారు. కొలనుకుదురులో ఒక ఖాళీ, కొమ్మలపూడిలో రెండు, జట్ల కొం డూరులో మూడు, మనుబోలులో ఒక ఖాళీ ఏర్పడ్డాయి. వీరికి ఈ రోజు ఇంటర్వ్యూలు జరిగాయి.ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు, విస్తరణాధికారి డాక్టర్ పుట్టా రమణయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవికుమార్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జట్లకొండూరు నుండి ముగ్గురు, మనుబోలు నుంచి ఒక్కరు, చెరుకుమూడి నుండి ఇద్దరు, కట్టువపల్లి నుంచి ఒకరు హాజరైనారు. వీరికి 21వ తేది నియామక ఉత్తర్వులు ఇవ్వనున్నారు. 23వ తేది నుంచి విధులకు హాజరుకావాలని ఎంపిడివో తెలిపారు.

# ఆర్ఎస్ఆర్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**బిట్రగుంట, జనవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూ తలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కావలి రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.సుందరరావు, అడిషి నల్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.కరుణా కరన్‌లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివ రించారు.

హెల్మెట్ తప్పనిసరిగాధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పాదాచారులను గౌరవించాలని, అతి వేగం అత్యంత ప్రమాదకరమని సూచించారు.ఈ సమావేశంలో ప్రిన్సి పాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్లను ఇప్పటికైనా అమలుపర్చాలి

**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** బ్యాంక్ ఉద్యోగులతో కుదుర్చుకున్న ఒప్పందాల్ని ఇప్పటికైనా అమలు ప ర్చాలని బ్యాంక్ ఉద్యోగుల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో కావలి పట్టణ కోర్టు వీధిలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి వద్ద శుక్రవారం ఉద్యోగులు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో యుఎఫ్‌బియు కన్వీనర్ శ్రీనాథ్, జ్యోస్న, ప్రసన్న, నారపరెడ్డి, ఎన్‌సిబిఇ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, ఎఐబిఇఎ నేత కె.వి.ఎన్.కుమార్‌లు పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ఒప్పుకొని అమలుపర్చకపోవడం దారుణమన్నారు. బ్యాంకుల అభ్యున్నతికి పాటు పడుతూ, ఖాతాదారుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఒప్పందం చేసుకున్న వాటిని కూడా అమలుపర్చకపోవడం ఏమిటన్నారు. పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. మా డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమాల బాట తప్పదని హెచ్చరికలు చేశారు.

యుఎఫ్‌బియు యూనియన్ జిందాబాద్, ఆఫీసర్స్ వర్క్‌మెన్ యూనిటీ జిం దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులకు యూనిఫాంలు పంపిణి

**ఉదయగిరి జనవరి 20 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పది పంచాయితీ సచివాలయాలకు సంబం ధించి మహిళా పోలీసులకుఉదయగిరి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ. జి.అంకమ్మ చేతులు మీదుగా మహిళా పోలీ సులకు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అంకమ్మ మాట్లాడుతు సచివాలయ పరిధిలోని మహిళా పోలీసులుఖచ్చితంగా డ్రస్‌కోడు పాటించాలని ప్రజల సమస్యలను పై అధికారులకు వెంటనే తెలి యజేస్తు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి పోలీస్‌స్టేషన్ సిబ్బంది, సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# మద్యం షాపులు తనిఖీ



**సీతారామపురం జనవరి 20 ప్రబాతవార్త** జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు నెల్లూరు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఎస్ఐ శ్రీనివాసులు శుక్రవారం స్థానిక రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను మద్యం బాటిల్స్‌ని ,నగదును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మద్యం దుకాణాలలో అమ్మకాలు జరిపిన నగదును మరసటిరోజు క్రమం తప్పకుండా సక్రమంగా బ్యాంకుల జమచేయాలని అన్నారు.బ్యాంకు నందు జమ చేసిన నగదు రశీదులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ప్రతి బాటిల్‌ని స్కాన్ చేసే అమ్మలాని అన్నారు. మద్యం బాటిల్స్‌ని ఎంఆర్‌పి కంటే ఎక్కువకు అమ్మరాదని అలా అమ్మినవారిపై చర్యలు తప్పవని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించి తేదిలలో నెలకు 4

# రాపూరు పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్‌గా కోటేశ్వర రావు



**రాపూరు, జనవరి 20 ప్రభాతవార్త** రాపూరు పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్‌గా బి. కోటేశ్వర రావు శుక్రవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈయన గుంటూ రు లోని పోలీస్ శిక్షణా కేంద్రంలో పనిచేస్తూ బదిలీలో బా గంగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్ననా గమళ్ళేశ్వర రావును బదిలీ చేయడంతో ఆయన స్థానంలో ఈయన భాద్యతలు స్వీకరించారు. ఈసంద ర్భంగా ఆయనమాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకుకృషి చేస్తానని తెలిపారు. నూతన సిఐగా భాద్యతలు స్వీకరించిన కోటేశ్వర రావును రాపూరు, కలువాయి, సైదాపురం,కండలేరు డ్యాం ఎస్ఐలు కాంతి కుమార్,ప్రభాకర్,ఉమాశంకర్, అనూషాలు మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. అలాగే పలువరు వైసిపి నేతలు కూడా సిఐను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించారు.

## వరదలుచ్చి దెబ్బతిన్న పెనుబల్లికి నష్టలేదని చెప్పడం దారుణం




**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** పొర్లుకట్టల ఇసుకను సైతం దోచుకొని పోతే పెన్నానదికి వరద ప్రవాహం పెనుబల్లిపైన బడి గ్రామం మొత్తం తీవ్రంగా నష్టపోతే ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి సిఎంకి పెద్ద నష్టం జరగలేదని చెప్పడం దారుణమని కోవూరు నియోజకర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నిర్వహించన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటే ఓర్వలేక ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో ఇసుక,గ్రావిల్, ధాన్యం,మద్యం మాఫియాలు ఇష్టాను సారంగా జరగలేదా అని ఆయన ప్రశ్నించారు. కనిగిరి రిజర్వాయర్,మినగల్లు పాలతిప్ప,జొన్నవాడ,ఇష్టానుసారంగా ఎత్తివేస్తున్నారు,ముదివర్తిలో అక్రమంగా ఇసుక తరలిపోవడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాటిమాటికి చంద్రబాబునాయుడుని విమర్శలు చేస్తుంటారు అసలు ఆయనకు చంద్రబాబునాయుడ్ని విమర్శించే స్థాయి ఉందా అని ప్రశ్నించారు.ప్రజలందరు చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.16 నెలలు జైలు జీవితం గడిపివచ్చిన జగన్‌మోహన్‌రెడ్డితో చంద్రబాబునాయుడ్ని పోల్చడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా పెనుబల్లిలో 40 కుటుంబాలు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో అధికారపార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా బిసి సెల్ నాయకులు బత్తల హరికృష్ణా,వింజంరామానాయుడు,బండ్ల కొండయ్య,నియోజవకర్గ క్రిష్టయన్ సెల్ అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్,పురిణి హరినాద్,పెనుబల్లి టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు



**సంగం జనవరి 20 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆద్వర్యంలో బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి వ్యవహారించారు.అనంతరం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్,రీజనల్ మేనేజర్ కె.శైలేంద్రనాద్ బ్యాంకింగ్ సేవల గురించి వినియోగదారులకు తెలియజేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకన్నా అత్యధిక వడ్డి ఇస్తు ఖాతాదారులకు అధిక భద్రత కల్పిస్తున్న ఏకైక బ్యాంకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఒక్కటేనని తెలిపారు. ప్రగతి ప్లెక్సి డిపాజిట్ ద్వారా సేవింగ్స్ ఖాతాలోకి సైతం 5 శాతం వడ్డీ పొందే సువర్ణ అవకాశం ఉందన్నారు. కరెంట్ ఖాతాదారులకు ఎటువంటి నగదు చెల్లింపు చార్జీలు లేవనా న్నరు. ఈఖాతాలోని ఖాతాదారులకు వెసలు బాటు కల్పిస్తు ఆర్‌టిజిఎస్,నెఫ్ట్ ద్వారా నగదు బదలీ ఉచితమన్నారు. ఖాతాదారులకు తక్షణ సేవలు అందించే విధంగా ఏటిఎం కార్డు, మొబైల్ బ్యాంకింగ్,ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. తక్కువ వడ్డీతో రూపొందించిన వివిధ రకాల రుణపధకాలను వారు వివరించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దర్మపురి బాలకృష్ణ,బ్యాంకు సిబ్బంది, వాలింటర్లు,పొదుపుగ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

**వరికుంటపాడు జనవరి 20 ప్రభాతవార్త** :పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన శక్రవారం మండలంలోని నల్లబోతులవారిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది ,పోలీసులు తెలిపిన వివరాల మేరకు నల్లబోతులవారిపల్లి గ్రామంలో జోరుగా పేకాట ఆడుతున్నట్లు సమాచారంతో ఎస్సై బాలమహేంద్రనాయక్ తన సిబ్బంది తో కలిసి దాడులు చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని ,వారి వద్ద నుండి 19270 రూపాయల నగదును ,రెండు సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నారు.వారిపై కేసు నమోదు చేసి,కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై బాలమహేంద్రనాయక్ తెలిపారు .

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఎమ్మెల్యే చేయూత



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీలోని 5 వ వార్డులో కామాక్షినగర్‌లో కరోనాతో తండ్రిని కోల్పోయిన చేపర్తి తేజశ్రీకి 20 వేల రూపాయాలు, చేపర్తి మహిశ్రీకి 20 వేలు 18 సం వత్సరాలు వచ్చేంతేవరకు ఇద్దరు పిల్లలు పేరుపైన వవ్వేరు రూరల్ బా ్యంకులో మొత్తం 40 వేల రూపా యాలు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా ఫిక్స్‌డ్‌డిపాజిట్ చేయించారు.డిపాజిట్ చేయించిన పత్రాలు బిడ్డల తల్లికి అందజేశారు.ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలి తారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు పద్మజా, ఎంఇఒ దిలీప్‌కుమార్ ,నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కంతా అనంతమ్మ,చలంచర్ల శ్రీదేవి, మోర్ల జయంతి,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,చీర్ల ప్రసాద్‌యాదవ్, అందె ప్రత్యూషా, రాచూరు సత్యనారాయణ, బెళ్ళం మల్లారెడ్డి,సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,నగర సచివాలయ కన్వీనర్ మోర్ల మురళీ,కౌన్సిలర్ యానాదిరెడ్డి, డాక్టర్ అల్లాబక్ష,యూత్‌నాయకులు చిరమణ ప్రసాద్,బిట్రగుంట సురేష్,శ్రీకాంత్‌రెడ్డి,పత్రిబాబు, బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, ట్రాన్స్‌కో రూరల్ ఏ.ఇ సురేష్ , జైరామిరెడ్డి,పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**చేజర్ల,జనవరి20ప్రభాతవార్త:** 10వ తరగతి పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మేరీ చంద్రిక పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని ఆదూరుపల్లి ప్రాధమిక పాఠశాల మెయిన్ , ఎపిఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని బోధన సాగించాలన్నారు. నూరుశాతం ఉత్తీర్ణతను సాధించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు . నాణ్యతలో రాజీపడకుండా మధ్యాహ్న భోజనంమెనూ పాటించాలన్నారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బోధనతోపాటు క్రీడల్లోను రాణించేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో చర్చించారు. పిఎంశ్రీ పథకంలో ఎంపికైన పాఠశాలల్లో ఉన్న వసతులను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పాఠశాల అభివృద్ధికోసం నిధుల మంజూరు, సిబిఎస్ఇ సిలబస్ తో బోధించేందుకు పిఎంశ్రీలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేశారన్నారు . ఆయా పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. పిఎంశ్రీలోని అంశాల వారీగా పాఠశాలలోని వసతులను పరిశీలించడంతోపాటు ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి గడ్డం సుధీర్‌బాబు, ప్రిన్స్‌పాల్ భీమవరం శైలజాకుమారి , వైస్‌ప్రిన్స్‌పాల్ ఎ.నాగలలిత, ఆదూరుపల్లి మెయిన్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిలుకోటి లక్ష్మీరాజ్యం , సిఆర్‌పి పుచ్చకట్ల మల్లిఖార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత

**కోవూరు, జనవరి20ప్రభాతవార్త :** రహదారి నిబంధనలు తెలుసుకోవడమే కాకుండా వాటిని సక్రమంగా పాటించి ప్రమాదాలు జరగరాదు అనే ధ్యేయంతో ప్రతి డ్రైవర్ ముందుకు సాగినప్పుడే ప్రమాదాలను అరికట్టేం దుకు అవకాశం ఉంటుందని ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నెల్లూరు జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయ సమావేశ మంది రంలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా లారీ డ్రైవర్లకు,యాజమా నులకు రహదారి భద్రతపై రవాణా శాఖ ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవ ర్లు మితిమీరిన వేగం , మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వలన ప్రాణనష్టం జరిగి వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇటీవల కాలంలో రాత్రి సమయాల్లో లారీ డ్రైవర్లకు ఫేస్ వాష్ వంటి కార్యక్రమాలను పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు శిక్షలు కూడా కఠినతరం అయ్యేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రవాణా శాఖ మోటార్ వెహికల్ అధికారి మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి నెలా జరిగే జిల్లా రహదారి భద్రతా సమావేశాల్లో కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు , జిల్లా ఎస్పీ విజయరావు ఇచ్చిన పలు సూచనలు, సంస్కరణల వలన రోడ్డు ప్రమా దాలు తగ్గేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్ గుర్తించి సంబంధిత అధికారులకు వారు ఏపట్టవలసిన చర్యలు తీసుకోవడం వలన గత సంవత్సరంతో పోలిస్తే రహదారి ప్రమాదాల సంఖ్య ఘననీయంగా తగ్గిందన్నారు. 2021వ సంవత్సరంలో 976 ప్రమాదాలు జరగగా, 2022వ సంవత్స రంలో ఆ సంఖ్య 892కు తగ్గిందన్నారు. అదేవిధంగా 466 మరణాలు జరగగా, 373కు ఆసంఖ్య తగ్గిందన్నారు. ముఖ్యంగా వాహనచోదకులు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వంటివి వాడడం వలన ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా నూటికి 90 శాతం రోడ్డు ప్రమాదాలు, మానవ తప్పిదాల వలనే జరుగుతున్నాయన్నారు. దీనికి తోడు మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పాటిస్తే పుష్పాంజలి అని, పాటించకపోతే బాష్పాంజలి అన్నారు. జిల్లా లారీ అసోసియేషన్ కార్యదర్శి పీఎల్ నారాయణ మాట్లాడుతూ కరోనా సమయంలో రవాణా శాఖ కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రతి లారీ డ్రైవర్ కూడా రవాణా శాఖ ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా రవాణా శాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇటువంటి సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నాగేశ్వరమ్మ, మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్ట ర్ చంద్రశేఖర్, డాక్టర్ జయరామ్, డాక్టర్ పెంచలప్రసాద్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నారెడ్డి, అసోసియేషన్ నేతలు కుండస్వామి, ఖాదిర్, రవాణా శాఖ అధికారులు వైవీ పూర్ణ చంద్ర రావు, సీహెచ్ రాంబాబు, కార్తీక్, స్వప్నిల్ రెడ్డి, రఘువరణ్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.




## భగవంతుడు ఆశీర్వదించాడు...ప్రజలు దీవించారు.... జగనన్న సిఎంగా ఉంటాడు

**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** భగవంతుడు ఆశీర్వదించాడు... ప్రజలు దీవించారు.... జగనన్న శాశ్వత సిఎంగా ఉంటాడని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాళెంలోని 5 వవార్డులో గడగడపకు కార్యక్రమంలో ఆ యన మాట్లాడుతు ఎంతమంది ఎన్ని అన్నా ,ప్రతి పక్షాలు ఎన్ని విమర్శలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి అని ఆయన జో స్యం చెప్పారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని వి ధంగా జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపధకాలు అమలు చేశారని ఆయన తెలిపారు.ప్రజలు ఎక్కడికి వెళ్లినా విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా కోటి 19 లక్షాల 80 వేల రూపాయాలు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు.మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు.ఇప్పటికి నియోజకర్గంలో 55 వేల గడపలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, రూరల్ అద్యక్షులు చెర్లో సతీషరెడ్డి,నగర సచివాలయ కన్వీనర్ మోర్ల మురళీ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు పద్మజా, ఎంఇఒ దిలీప్‌కుమార్ ,నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,కంతా అనంతమ్మ,చలంచర్ల శ్రీదేవి, మోర్ల జయంతి,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,చీర్ల ప్రసాద్‌యాదవ్, అందె ప్రత్యూషా, రాచూరు సత్యనారాయణ, బెళ్ళం మల్లారెడ్డి,సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,డాక్టర్ అల్లా బక్ష, యూత్‌నాయకులు చిరమణ ప్రసాద్,బిట్రగుంట సురేష్,శ్రీకాంత్‌రెడ్డి,పత్రిబాబు, బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, ట్రాన్స్‌కో రూరల్ ఏ.ఇ సురేష్ ,లఘంతోటి మస్తానయ్య, జైరామిరెడ్డి,పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గీతాంజలికి చేరుకున్న ప్రశ్నాపత్రాలు






**కోవూరు, జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో ఈ నెల 22వ తేది ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు కట్టుదిట్టమైన భద్రత నడుమ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అబిషనల్ ఎస్పీ హిమవతి పర్యవేక్షణలో వచ్చిన ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూములో భద్రపరిచి సీల్ వేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద కాపలాకాస్తున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీ ప్‌కుమార్‌తో ఆదివారం జరగనున్న పరీక్షకు సంబంధించి ఏర్పా టు, పార్కింగ్ తదితర విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఆదివారం పరీక్ష జరిగే కేంద్రం వద్ద 10 గంటల తరువాత కళాశాల ప్రాంగణంలో పోలీసులు తప్ప ఎవరూ కూడా ఉండరాదన్నారు. ఆవిధంగా కట్టుదిట్టమైన ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఉన్నారు.

# వేగంకన్నా ప్రాణంమిన్న అన్న భావనలో పయనించాలి

**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** వేగంకన్నా ప్రాణంమిన్న అన్న ఆలోచనలతో ప్రతి ఒక్కరు గుర్తించుకొని వాహనాలు నడపాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై శుక్రవారం కావలిలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మె ల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రతివ్యక్తి ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిం చాల న్నారు. ఇటీవల యువత ఖరీదైన పెద్దపెద్ద ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసి వాటిని అత్యంత వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈయువకులు ద్విచక్రవా హ నాలు నడిపే సమయంలో తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను గుర్తుంచుకోవాలన్నారు. అతి వేగం వల్లవా హనచోదకులతో పాటు రోడ్డుపై నడిచే పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పువాటిల్లుతుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టపరిధిలో వాహనాలు నడుపుతూ ప్రాణాలు కాపాడు కోవాల న్నారు. కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన ర్యాలీలో కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణ, ఆర్టీసి డియం శ్రీనివాసులు, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, ప్రైవేట్ విద్యాసంస్థల బాధ్యులు కాంతారావు, వెంకటేశ్వరరెడ్డి, వెయ్యి మంది విద్యార్థులు, ఆటో, టాక్సీ, ఆర్టీసి కార్మికులు, ఆటో మొబైల్ షోరూమ్స్ యజమానులు భారీగా తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కావలి పట్టణ ఐదులాంతర్ల సెంటర్ నుండి జాతీయ రహదారిపై ఆర్డీవో కార్యాలయం వరకు రహదారి భద్రత అవగాహన భారీ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**శనివారం డ్రైవర్లకు వైద్యశిబిరం...**కావలి లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం డ్రైవర్లకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు తెలిపారు. ఈ శిబిరంలో బిపి,షుగర్, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. గుండెపోటు, మానసిక సమస్యలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసిన వివిధ శాఖల వారికి, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## వైద్య శిబిరం విజయవంతం

**కోవూరు, జనవరి20ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ లారీ యార్డ్ అసోసియేషన్ సమావేశ మందిరంలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా రవాణా శాఖ, మెడికవర్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీటీసీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు తప్పనిసరిగా నెలకు ఒక పర్యాయం వైద్య పరీక్షలను తప్పక నిర్వహించుకోవాలన్నారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాల నడపడం పూర్తిగా మానుకోకపోతే వారి కుటుంబాలే వీధిన పడే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనం నడపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అంతకుముందు వైద్యశిబిరాన్ని ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జయరామ్, డాక్టర్ పెంచల ప్రసాద్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా విజేత కంటి వైద్యశాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ కూడా ఉచితంగా అందజేసేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, మోటార్ వెహికల్ అధికారులు వైవీ పూర్ణ చంద్రరావు, సీహెచ్ రాంబాబు, కార్తీక్, స్వప్నిల్ రెడ్డి, రఘువర్ధన్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి పీఎల్‌నారాయణ, అసోసియేషన్ నేతలు కొండస్వామి, ఖాదిర్, తదితరులు ఉన్నారు.




